ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌ను తూర్పున ఉన్న ప్రయాగ్‌రాజ్‌తో అనుసంధానించే గంగా ఎక్స్ ప్రెస్‌వేను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభిస్తారు.

2. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండవది, చివరి దశ పోలింగ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది.

3. దేశ మేధో సంపత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వెలికితీయడానికి ఆవిష్కరణలు, మేధో సంపత్తి హక్కులు రెండూ కలిసి సాగాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

4. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద విద్యార్థుల అడ్మిషన్లు తప్పనిసరి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

5. న్యూ చండీగఢ్‌లో నిన్న రాత్రి జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆరు వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ ను ఓడించింది.

**PM UP VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉత్తరప్రదేశ్‌లో ఉన్నారు. ఆయన ఈ ఉదయం వారణాసిలోని శ్రీ కాశీ విశ్వనాథ ఆలయాన్ని దర్శించి పూజలు నిర్వహిస్తారు.

అనంతరం హర్దోయ్ చేరుకుని పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌ను తూర్పున ఉన్న ప్రయాగ్‌రాజ్‌తో అనుసంధానించే 594 కిలోమీటర్ల పొడవైన గంగా ఎక్స్ ప్రెస్‌వేను ప్రారంభిస్తారు. సుమారు 36 వేల 230 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ఆరు వరుసల రహదారి ద్వారా రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం దాదాపు సగానికి తగ్గుతుంది. కేవలం ప్రయాణ సౌకర్యమే కాకుండా, దీని వెంబడి 12 పారిశ్రామిక కారిడార్ లను ఏర్పాటు చేయడం ద్వారా హర్దోయ్, ఉన్నావ్, రాయ్‌బరేలీ వంటి జిల్లాల్లో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అత్యవసర పరిస్థితుల్లో భారత వైమానిక దళం వినియోగించుకోవడానికి వీలుగా షాజహాన్‌పూర్ జిల్లాలో 3.5 కిలోమీటర్ల మేర ప్రత్యేక ఎయిర్‌స్ట్రిప్‌ను కూడా ఈ ఎక్స్ ప్రెస్‌వేలో నిర్మించారు.

**NSD**

**WEST BENGAL 2ND PHASE POLLING**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండవది, చివరి దశ పోలింగ్ ఈరోజు జరుగుతుంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ దశలో కోల్‌కతా నార్త్, కోల్‌కతా సౌత్, హౌరా, నాదియా, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాలు, హూగ్లీ, పూర్బా బర్ధమాన్ వంటి ఎనిమిది జిల్లాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతుంది. ఈ దశలో 142 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 1,448 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 3.22 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలింగ్ సమయంలో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు సుమారు 2,500 కంపెనీల  కేంద్ర సాయుధ పోలీస్ దళాలతో పాటు 6 వేలకు పైగా తక్షణ స్పందన దళాలను మోహరించింది. ఓటింగ్‌ను పర్యవేక్షించడానికి ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 23న జరిగిన పశ్చిమ బెంగాల్ మొదటి దశ పోలింగ్‌లో

93.19 శాతం ఓటింగ్ నమోదైంది. కేరళ, అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ఫలితాల లెక్కింపు మే 4న జరుగుతుంది.

**NSD**

**ASHWINI-AI HUB**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'మేక్ ఇన్ ఇండియా' విజన్ కింద, దేశం వేగంగా గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ తయారీ భాగస్వామిగా ఎదుగుతోందని రైల్వే, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. నిన్న విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి 'గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్' కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్విని వైష్ణవ్... భారీ ఎత్తున ఎలక్ట్రానిక్స్ తయారీ, సెమీకండక్టర్ల ఉత్పత్తి, అధునాతన చిప్ డిజైన్, AI సాంకేతికతలతో దేశం ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్‌లు మన దేశం నుండి ఎగుమతి అవుతున్న అతిపెద్ద వస్తువుగా మారాయని, ఇది గ్లోబల్ సప్లై చైన్‌లో మన దేశ శక్తిని ప్రతిబింబిస్తోందని మంత్రి చెప్పారు.

**S/B-ASWINI-ELECTRONICS MANUFACTURING**

అలాగే, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ప్రధాన హామీ మేరకు ఈ **జూన్ 1వ తేదీన సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను** అధికారికంగా నోటిఫై చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. అలాగే అమరావతిని హైదరాబాద్, చెన్నై నగరాలతో అనుసంధానిస్తూ హై-స్పీడ్ బుల్లెట్ రైలు కనెక్టివిటీకి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, దీనివల్ల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని మంత్రి వెల్లడించారు.

**NSD**

**PRESIDENT - VISIT ATAL TUNNEL**

హిమాచల్ ప్రదేశ్ లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు చేపట్టాల్సిన అటల్ టన్నెల్ పర్యటన రద్దయింది. ఈ ప్రాంతంలో వాతావరణం క్షీణించడం, బలమైన గాలులు వీస్తుండటం, వర్షం లేదా మంచు కురిసే అవకాశం ఉండటంతో భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. హిమాచల్

ప్రదేశ్ పర్యటనలో భాగంగా, రాష్ట్రపతి అటల్ టన్నెల్‌ను పరిశీలించడంతో పాటు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారులతో సంభాషించాల్సి ఉంది.

**NSD**

**GOYAL- WORLD IP DAY**

దేశ మేధో సంపత్తి (IP) సామర్థ్యాన్ని పూర్తిగా వెలికితీయడానికి ఆవిష్కరణలు, మేధో సంపత్తి హక్కులు రెండూ కలిసి సాగాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం 2026' ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి... ఆవిష్కర్తలు, విద్యార్థులు, ఇతర భాగస్వాములు తమ ఆలోచనలను పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, ఇతర ఐపీ సాధనాల ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. క్రీడలకు సంబంధించిన మేధో సంపత్తి రిజిస్ట్రేషన్ల ఫీజును మూడేళ్ల కాలానికి రద్దు చేస్తున్నట్లు పీయూష్ గోయల్ ప్రకటించారు. దేశంలోని క్రీడా వ్యవస్థలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. దీనివల్ల యువ ఆవిష్కర్తలు, వ్యాపారవేత్తలు తమ సృజనాత్మకతను కాపాడుకోవడానికి, వాటిని వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తుందని, అదే సమయంలో మొత్తం ఐపీ వ్యవస్థను బలోపేతం చేస్తుందని మంత్రి చెప్పారు.

**BYTE - PIYUSH GOYAL**

**NSD**

**SC-ADMISSION**

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద విద్యార్థుల అడ్మిషన్లు తప్పనిసరి అని సుప్రీంకోర్టు స్పష్టం చేస్తూ, దీనిని ఒక 'జాతీయ మిషన్'గా అభివర్ణించింది. ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ విద్యా సంస్థలతో సహా పాఠశాలలన్నీ, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సీట్లలో విద్యార్థులకు ఆలస్యం చేయకుండా ప్రవేశం కల్పించాలని కోర్టు పేర్కొంది. బలహీన, వెనుకబడిన వర్గాల పిల్లలకు అడ్మిషన్ నిరాకరించడం అనేది రాజ్యాంగంలోని అధికరణ 21A ప్రకారం వారికి లభించిన ప్రాథమిక విద్యా హక్కును ఉల్లంఘించడమేనని జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్

అరధేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఆర్‌టీఈ చట్టం కింద ఇటువంటి విద్యార్థులకు కల్పించిన 25 శాతం రిజర్వేషన్లు, సమాజ నిర్మాణాన్ని మార్చడానికి, సమానత్వాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయని కోర్టు చెప్పింది.

**NSD**

**IPL**

న్యూ చండీగఢ్‌లో నిన్న రాత్రి జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆరు వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ ను ఓడించింది. పంజాబ్ కింగ్స్ నిర్దేశించిన 223 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన రాజస్థాన్ రాయల్స్, 19.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది.

అంతకుముందు టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. మార్కస్ స్టోయినిస్ 62 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 59 పరుగులు చేశారు. డోనోవన్ ఫెరీరాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

కాగా, ఈరోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**PM UP VISIT:**

Prime Minister Narendra Modi will today inaugurate the 594-km Ganga Expressway in Hardoi, Uttar Pradesh, linking Meerut to Prayagraj through 12 districts. Mr Modi will also address the gathering on the occasion. Built at a cost of 36 thousand 230 crore rupees, the six-lane Ganga Expressway will cut travel time between the two cities by nearly half. The Expressway stretches 594 kilometres from Bijauli village in Meerut to Judapur Dandu in Prayagraj, traversing 12 districts and connecting western, central, and eastern Uttar Pradesh. Developed by the Uttar Pradesh Expressways Industrial Development Authority (UPEIDA), the six-lane access-controlled corridor is designed for speeds up to 120 km per hour. It is expected to significantly enhance mobility for both passengers and freight, while linking

the state more directly to the National Capital Region. Uttar Pradesh government has positioned the Ganga Expressway as an expressway-cum-industrial growth corridor, with 12 planned industrial nodes along its route. This initiative is aimed at reducing logistics costs, improving supply chain efficiency, and stimulating development in traditionally less-industrialised districts such as Hardoi, Unnao, Rae Bareli, and Pratapgarh. A notable feature is a 3.5-km airstrip in Shahjahanpur district, built for Indian Air Force emergency use and disaster response.

**WEST BENGAL SECOND POLLING**

The second and final phase of assembly elections will be held in West Bengal today. The polling, which will begin at 7 AM, will continue till 6 PM. The assembly segments that will vote in the second phase cover eight electoral districts, including Kolkata North, Kolkata South, Howrah, Nadia, North 24 Parganas, South 24 Parganas, Hooghly and Purba Bardhaman. A total of 1,448 candidates are in the fray for 142 assembly seats in this phase. Over 3.22 crore electors are eligible to cast their votes. Out of them over 4.12 lakh are first-time voters in the age group of 18 to 19 years. Around 3,200 voters are aged 100 years and above. Election Commission has made elaborate arrangements to ensure free and fair polling. It has deployed around 2,500 companies of Central Armed Police Forces along with over 6,000 Quick Response Teams to ensure law and order during polling. Strict monitoring and rapid response systems have been activated to prevent any disturbances during the election process. CCTV cameras have been installed at every polling station to monitor voting. The first phase of polling in West Bengal registered a record voter turnout of 93.19 per cent on April 23. The counting for all four states - Keralam, Assam, West Bengal, Tamil Nadu and one Union Territory Puducherry will be held on May 4.

**SJ MP-I 29.04.2026**

**SJ MP-I 29.04.2026**

**ASHWINI-AI HUB**

Railways, Electronics and Information Technology, and Information and Broadcasting Minister Ashwini Vaishnaw has said that country is rapidly emerging as a trusted global electronics-manufacturing partner under Prime Minister Narendra Modi’s Make in India vision. Mr. Vaishnaw along

with Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu laid the foundation stone of Google Cloud India AI Hub in Visakhapatnam yesterday.

Addressing the gathering, Mr. Vaishnaw said the country is marching ahead with large-scale electronics manufacturing, semiconductor production, advanced chip design, and artificial intelligence technologies. He said the country had earlier missed opportunities in electronics manufacturing, semiconductor production, and hardware development. However, focused policy support and strong political leadership have transformed the sector significantly during recent years. He highlighted that smart phones have now become country's single largest exported product, reflecting the country's growing strength in electronics manufacturing and global supply chains.

**(S/B-ASWINI-ELECTRONICS MANUFACTURING)**

The minister urged global technology companies to view India as a dependable sourcing, development, design and manufacturing destination. He said country is capable of manufacturing modules, finished products, components, servers, and advanced electronic equipment with quality and competitive costs. Mr. Vaishnaw appealed to technology companies, including Google, to manufacture servers, GPU systems, and memory chips within the country to support the rapidly expanding data center ecosystem.The Minister also announced that the South Coast Railway Zone would be officially notified on 1st June this year fulfilling a major commitment made to Andhra Pradesh. Mr. Vaishnaw also revealed plans for high-speed bullet train connectivity linking Amaravati with Hyderabad and Chennai, significantly reducing travel time between the cities. The Minister said Andhra Pradesh received a railway budget allocation exceeding 10 thouand 134 crore rupees, compared with just 886 crore rupees during the undivided Andhra Pradesh period. He said railway projects worth more than one lakh crore rupees are currently under implementation across the state.

**<><><>ALLU MURALI/VIJAYWADA/CB/MAIL/0429 HRS**

**SJ MP-I 29.04.2026**

**GOYAL- WORLD IP DAY**

Union Minister for Commerce and Industry Piyush Goyal has said that innovation and Intellectual Property (IP) must go hand in hand to unlock

country's full IP potential, and called for converting every new idea into a protected asset. Addressing the valedictory session of World Intellectual Property Day 2026 in New Delhi yesterday, the Minister urged innovators, students and stakeholders to actively register their ideas through patents, trademarks and other IP instruments.

**(BYTE - PIYUSH GOYAL)**

Mr Goyal announced that the fees for intellectual property registrations related to sports will be waived for a period of three years. The Minister said that the decision has been taken as a special measure to promote innovation in the sports ecosystem of the country. He said, this initiative aims to encourage young innovators and entrepreneurs to protect and commercialise their ideas, while strengthening the overall IP ecosystem.

**(BYTE - PIYUSH GOYAL)**

The Minister emphasised that intellectual property enhances value creation, citing examples from the sports sector where structured IP frameworks, branding and media rights have significantly increased economic returns. He added that registering ideas not only safeguards innovation but also enables better monetisation through franchising and wider market access.

**<><>SAKLEN/ROHAN/CB/0431 HRS**

**SJ MP-I 29.04.2026**

**PRESIDENT - VISIT ATAL TUNNEL**

In view of adverse weather conditions, President Droupadi Murmu’s proposed visit to Atal Tunnel, Rohtang today has been cancelled. According to official sources, the decision was taken on security grounds due to continuous deteriorating weather, strong winds, and the possibility of rain/snowfall in the region. During her visit to Himachal Pradesh, President Murmu was scheduled to inspect the Atal Tunnel and interact with officials of the Border Roads Organisation (BRO).

**RITESH KAPOOR SHIMLA/CB/MAIL/0423 HRS**

**SC-ADMISSION**

The Supreme Court yesterday upheld the mandatory admission of

students under the Right to Education Act, calling it a national mission. The court said that neighbourhood schools, including private unaided institutions, are legally bound to admit students allotted by the state government without delay. A bench of Justices PS Narasimha and Alok Aradhe observed that denying admission to children from weaker and disadvantaged sections violates their fundamental right to education under Article 21A of the Constitution.

The court emphasised that 25 per cent reservation for such students under the RTE Act has the potential to transform the social structure of society and promote equality. It added that effective implementation of the law is essential to ensure free and compulsory education.

The apex court dismissed an appeal filed by a Lucknow-based private school that had refused admission to a student despite her selection under the RTE framework. Upholding the High Court's decision, the bench said schools cannot question or override eligibility decisions made by government authorities. The court also stated that once the state forwards the list of selected students, schools have no option but to grant admission. It warned that any obstruction would render the right to education an empty promise.

**<><><>TAPAN/CB/PTI/0433 HRS**

**SKS NP-II 28.04.2026**

**NT. IPL RESULT**

In IPL Cricket, Rajasthan Royals defeated Punjab Kings by six wickets at New Chandigarh tonight. Chasing a target of 223 runs set by Punjab Kings, Rajasthan Royals scored 228 for 4 in 19.2 overs. For Rajasthan Royals, Donovan Ferreira was the highest scorer with an unbeaten 52 runs. Yashasvi Jaiswal made 51 runs while Vaibhav Sooryavanshi scored 43 runs off 16 balls. For Punjab Kings, Yuzvendra Chahal took 3 wickets. Earlier, Rajasthan Royals won the toss and opted to bowl. Put into bat, Punjab Kings scored 222 for four in stipulated 20 overs. Marcus Stoinis was the top scorer with an unbeaten 62 runs followed by Prabhsimran Singh who contributed 59 runs. For Rajasthan Royals, Yash Raj Punja scalped 2 wickets. Donovan Ferreira was adjudged Player of the Match. Tomorrow, Mumbai Indians will take on Sunrisers Hyderabad at the Wankhede Stadium in Mumbai. The match will begin at 07.30 pm local time.

<>**CB/NET/2333 HRS**